క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సత్కారం



నర్సంపేట: స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్, రాష్ట్ర కమిటీ సభ్యుడు గుంటి రాంచందర్ మంగళవారం శాలువాతో సత్కరించారు. తొలుత మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బొనగాని రవీందర్, సాంబరాతి మల్లేషం, సంధాని పాల్గొన్నారు.

రెడ్డి సంఘం ఆధ్వర్యంలో..

తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని హన్మకొండలోని ఆయన నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. పేద రెడ్డి కులస్తుల హక్కుల సాధన కోస సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాన్ని ఎమ్మెల్యేకు నివేదించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ప్రస్తావన ఉండడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షుడు అర్జుల కిషన్‌రెడ్డి, నాయకులు రాధారపు సంజీవరెడ్డి, నల్ల రాజిరెడ్డి, చాడ జైహింద్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, గంగిడి ప్రభాకర్‌రెడ్డి, రావుల నర్సింహారెడ్డి, హరికృష్ణారెడ్డి, ఎం.పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ప్రభాకర్‌ను కలిసిన ఎర్రబెల్లి స్వర్ణ



వర్ధన్నపేట: హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి దక్కించుకున్న పొన్నం ప్రభాకర్‌ను ఆ నియోజకవర్గ కేంద్రంలో వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్‌రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకెను అందించి శుభాకాంక్షలు తెలిపారు. మెరుగైన పాలన అందించాలని కోరారు.

దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

నల్లబెల్లి: దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని దివ్యాంగుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగుల్లో అత్యధికులు పేదలేనని చెప్పారు. ఈ క్రమంలో మహిళలకు అవకాశం కల్పించిన తరహాలోనే దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

పరామర్శ



రాయపర్తి: మండలంలోని చక్రుతండాకు చెందిన గుగులోతు యాకన్న ఇటీవల కాలు విరిగి గాయపడగా ఆయన్ను కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. వైద్య ఖర్చుల కోసం రూ.10 వేల నగదు అందించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, సీనియర్ నాయకులు నిరంజన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మాచర్ల ప్రభాకర్, సరికొండ కృష్ణారెడ్డి, ఎనగందుల మురళి, సుదర్శన్‌రెడ్డి, ఈదులకంటి రవీందర్‌రెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, బొమ్మినేని రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఉల్లెంగల యాదగిరి, గబ్బెట బాబు, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాళి



నల్లబెల్లి: మండలంలోని గోవిందాపూర్ శివారులోని వేదనగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు పెండ్లి సదయ్య తల్లి లక్ష్మి (75), నల్లబెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కోయల కొర్నేల్ తండ్రి కొమురయ్య (80) అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహాలకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమాల్లో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బత్తిని మహేశ్, నాయకులు జిల్లా మునేందర్, ఎడాకుల రవీందర్, నల్లగొండ సుధాకర్, మాసంపల్లి ప్రభాకర్, కోల లింగయ్య, మధు, మురళి, సది, సుధాకర్ పాల్గొన్నారు.

‘జీడీఎస్’ల సమస్యలు పరిష్కరించాలి

- తపాలా కార్యాలయ ఆవరణలో సమ్మె

నర్సంపేట రూరల్ : జీడీఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏఐజీడీఎస్‌యూ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు షాబుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని తపాలా కార్యాలయం ఆవరణలో జీడీఎస్ ఉద్యోగులు మంగళవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా షాబుద్దీన్ హాజరై మాట్లాడారు. జీడీఎస్ ఉద్యోగులకు సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని, సీనియార్టీ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షలకు పెంచాలని, కుటుంబ సభ్యులతోసహా వైద్య సదుపాయం కల్పించాలని, ఇన్సెంటివ్ పద్ధతిని రద్దు చేయాలని, టార్గెట్ పేరుతో వేధింపులు నిలిపేయాలని, కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, సెలవుల్లో సబ్‌స్టిట్యూట్‌ను అనుమతించాలని కోరారు. కార్యక్రమంలో జీడీఎస్ ఉద్యోగులు సంపత్‌కుమార్, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, శ్రీనివాస్, యాదగిరి, రవి, కల్పన, రవళి, అనూష, శ్రీకాంత్, పవన్, కృష్ణ, కిషోర్, ప్రనేశ్, నాగేందర్, కల్పన తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట : సమ్మె చేస్తున్న జీడీఎస్ ఉద్యోగులు

రాయపర్తి: మండల కేంద్రంలోని సబ్‌పోస్టాఫీస్ ఎదుట జీడీఎస్ ఉద్యోగులు సమ్మె చేపట్టారు. తమకు 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమ్మెకు సబ్‌పోస్ట్‌మాస్టర్ సీహెచ్.ఎల్లయ్య సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు అబిద్ పాషా, మైస చందర్, చారి, యాకయ్య, రాజు, శేషమ్మ, సంధ్య, రాజ్‌కుమార్, రాకేశ్, సంతోశ్, అర్జున్, తరుణ్, ఆస్మా, సోహ, అనిత, ఉపగ్న, నరేశ్‌కుమార్, అజయ్, మహేశ్, మోహన్, యాకూబ్, దీపిక, సోమరాజు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: స్థానిక తపాలా కార్యాలయం ఎదుట ఉద్యోగులు సమ్మె చేయగా జీడీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు వడ్లకొండ రాజ్‌కుమార్, దొంతి శ్రీకాంత్ మాట్లాడారు. గ్రామీణ తపాల ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వ వివక్ష తగదన్నారు. కార్యక్రమంలో నాయకులు పురం శివకుమార్, చిందుల రంజిత్‌కుమార్, క్రాంతి, కిరణ్ పాల్గొన్నారు.



రాయపర్తిలో..



చెన్నారావుపేటలో..

‘నల్లధనంతో కాంగ్రెస్ కుట్ర’



సంగెం : నిరసన తెలుపుతున్న నాయకులు



గీసుకొండలో..

సంగెం: నల్లధనంతో ఎంపీలను గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయచందర్‌రెడ్డి మాట్లాడారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ సన్నిహితుడైన ఎంపీ ధీరజ్ సాహు నివాసంలో రూ.350 కోట్ల నల్లధనం ఐటీ అధికారులకు దొరికినట్టు తెలిపారు. ఆ డబ్బు ఎంపీ స్థానాలను గెల్చుకునేందుకు అవినీతితో సమీకరించినట్టు ఆరోపించారు. ఈ విషయమై జవాబివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీని అవినీతికి కేరాఫ్‌గా అభివర్ణించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, నాయకులు రహమతుల్లా, వీరయ్య, జక్క చేరాలు, ల్యాదల్ల రమణ, సమ్మిరెడ్డి, సుబ్బారావు, ముకుందం, కరుణాకర్, యాకూబ్, రాంబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ: మండలంలోని మొగిలిచర్లలో బీజేపీ నాయకులు నోటికి నల్లగుడ్డ కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బిల్ల రమేశ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేశ్, నాయకులు కామగోని రఘుపతి, లెంకలపెల్లి స్వామి, నరిశెట్టి చంద్రమౌళి పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో మాక్ అసెంబ్లీ

చెన్నారావుపేట: మండలంలోనీ అమీనాబాద్ గ్రామంలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి నమూనా సభ కార్యక్రమాలు జరిగే తీరును కళ్లకు కట్టారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ప్రశ్నల రూపంలో సంధించారు. విద్యార్థులకు సమకాలీన అంశాలపై రాజకీయ అవగాహన, ప్రభుత్వ నిర్ణయాలు సులభంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించిన సోషల్ ఫోరంను ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మీ అభినందించారు. కార్యక్రమంలో రాజేందర్, హర్షిత, రవిశంకర్, రాజు, కుమారస్వామి పాల్గొన్నారు.



మాక్ అసెంబ్లీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

17న సమీక్షా సమావేశం

నర్సంపేట: హైదబాద్‌లోని ప్రభుద్ధ భారత్ ఇంటర్నేషనల్ కాంప్లెక్స్‌లో ఈనెల17న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ (ఆర్‌పీఐ) సమీక్షా సమావేశం నిర్వహిస్తామని సమన్వయకర్త, సీనియర్ నాయకుడు జన్ను సాంబయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఆర్‌పీఐ, షెడ్యూల్ క్యాస్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సీనియర్, బహుజన ఉద్యమ నాయకులు, మేధావులు హాజరవుతున్నాని పేర్కొన్నారు. ప్రతీఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రబీ సాగుకు అన్నదాతల సన్నాహాలు

- 12 వేల ఎకరాల్లో వరి, 8 వేల ఎకరాల్లో మొక్కజొన్న

పర్వతగిరి: మండలంలోని 19 రెవెన్యూ గ్రామాల పరిధిలోని 33 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 27 వేల ఎకరాల సాగు భూమి అందుబాటులో ఉంది. అందులో కొత్త ఉద్యాన పంటలు, కొంత ఫామాయిల్, కొంత బీడు భూమి పోగా మిగితా 20 వేల ఎకరాలకు గాను 12 వేల ఎకరాల్లో వరి, 8 వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేసేందుకు అన్నదాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల వరినాట్లు వేయగా మరికొన్ని చోట్ల రైతులు నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కొందరు మొక్కజొన్న వేయగా మరికొందరు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. మండలంలోని ఊర చెరువుల్లో సాగు నీరు పుష్కలంగా ఉండడంతోపాటు మండల కేంద్రంలోని పెద్ద చెరువు రిజర్వాయర్‌లో వేసవికి సరిపడా సాగు నీరు ఉండడం రైతులకు ఊరట కలిగించే విషయం. రైతులకు గత ప్రభుత్వ తరహాలో నూతన ప్రభుత్వం విద్యుత్ సదుపాయం కల్పించేందుకు సన్నాహాలు చేయడంతో బోరు కింది పంటల రైతులకు మేలు జరుగనుంది. ఈ క్రమంలో గతంలో మాదిరిగా వరి, మొక్కజొన్న పంట పుష్కలంగా పండే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి.



నాట్లు వేయడానికి సిద్ధం చేసిన పొలం

నాలుగు ఎకరాల్లో వరి వేస్తున్నా..

నాకున్న నాలుగెకరాల్లో వరి పంట వేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నా. మరో రెండు, మూడ్రోజుల్లో వరి నాటు వేస్తా. అనువుగా ఉన్న బోరు నీటితో ఏటా పంటలు పండిస్తున్నా.

-చింతకుంట్ల మల్లికార్జున్, రైతు పర్వతగిరి

తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం

రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేస్తున్నా. తక్కువ పెట్టుబడి పెట్టడం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చనే ఆలోచనతోనే నేను మొక్కజొన్న పంటను ఎంచుకున్నాను.

-నరెడ్ల రాజు, మొక్కొజన్న రైతు, పర్వతగిరి

అవగాహనతోనే హక్కుల పరిరక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న కోట డేవిడ్

నర్సంపేట రూరల్ : అవగాహన కలిగి ఉండడం ద్వారానే మానవ హక్కులను పరిరక్షించుకోగలమని స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి కోట డేవిడ్ తెలిపారు. పట్టణంలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో చాయ సోషల్ సర్వీస్ సొసైటీ, ఎఫ్ఎంఎం, ఐజేఎం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డేవిడ్ హాజరై మాట్లాడారు. సమాజంలోని ప్రతిఒక్కరూ హక్కులపై అవగాహన పెంచుకుని చైతన్యవంతులు కావాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది లైన్ ప్రవీణ్, షారున్, చాయ సంస్థ సిబ్బంది శోభన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఉద్యోగి



వర్ధన్నపేట: ఓ ప్రభుత్వ ఉద్యోగి అనారోగ్యంతో సొమ్మసిల్లి పడిపోయిన ఓ వ్యక్తిని చేరదీసి ఆహారం అందించి, కొత్త దుస్తులు ధరింపచేసి మానవత్వం చాటుకున్నాడు. వివరాలిలా.. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగి సుదర్శన్ ఆస్పత్రి వద్దకు వచ్చి ఓ వ్యక్తి సొమ్మసిల్లి పడిపోవడాన్ని గమనించి సపర్యలు అందించాడు. నీరసం వల్ల సొమ్మసిల్లినట్టు గుర్తించి వెంటనే ఆహారం తెచ్చి తినిపించాడు. తదనంతరం చిరిగిన బట్టలను చూసి కొత్త దుస్తులు తీసుకొచ్చి అందించి ఔదార్యం ప్రదర్శించాడు. సుదర్శన్‌ను ఆస్పత్రికి వచ్చిన రోగులు, స్థానికులు అభినందించారు.

ఉచిత శిక్షణను వినియోగించుకోవాలి

చెన్నారావుపేట: హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో తలపెట్టిన ఉచిత శిక్షణను నిరుద్యోగ మహిళలు వినియోగించుకోవాలని బ్యాంకు మేనేజర్ మోహన్ కాంత్ కోరారు. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ శాఖలో మంగళవారం నిర్వహించిన అవగాహస సదస్సులో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ మహిళలకు కుట్టు, మగ్గం, బ్యూటీ పార్లర్, తదితర అంశాల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. శిక్షణ పూర్తయ్యాక సర్టిఫికెట్ అందజేయనున్నట్టు వివరించారు. సదస్సుల్లో ఆర్ఎస్‌టీఎం మేనేజర్ రవి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేనేజర్ మోహన్ కాంత్

ఆర్ఎంపీకి దేహశుద్ధి

ఖానాపురం: మహిళకు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపిన ఓ ఆర్ఎంపీకి దేహశుద్ధి చేసిన ఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలిలా.. మండలానికి చెందిన ఓ ఆర్ఎంపీ ఒక మహిళకు వాట్సాప్ ద్వారా అసభ్యకరమైన మెసేజ్‌లు పంపించాడు. ఈ విషయం తెలుసుకున్న మహిళ భర్తతోపాటు కుటుంబ సభ్యులు సదరు ఆర్ఎంపీని చితకబాదారు. ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. ఎస్సై మాధవ్‌ను వివరణ కోరగా ఫిర్యాదు అందలేదని చెప్పారు.

సనాతన ధర్మ పరిరక్షణకు కృషి



ఉసిరి చెట్టు వద్ద పూజ చేస్తున్న నాయకులు

నెక్కొండ: సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఆర్యవైశులు కృషి చేస్తున్నారని ఆర్యవైశ్య సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు దేసు లక్ష్మణ్ తెలిపారు. కార్తీక మాస చివరి సోమవారాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రాత్రి ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం వన భోజనాలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడారు. కార్తీక మాసంలో శీతల గాలులు విపరీతంగా వీచి పలురకాల వ్యాధుల ప్రబలే ప్రమాదం ఉందన్నారు. వ్యాధుల నివారణ కోసం ప్రతీ ఇంటి ముందు, ఇంట్లో నువ్వుల నూనెతో దీపాలు వెలగించడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. అనంతరం వాసవీ మాత ఆరాధన, సహస్ర నామార్చన, లలిత సహస్ర నామార్చన మణిదీప వర్ణన, పఠనం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, సంఘం నాయకులు దొడ్డ విజయ్, తాళ్లూరి నర్సింహాస్వామి, దుబ్బ నాగరాజు, గోరంట్ల వెంకటనారాయణ, తాళ్లూరి లక్ష్మయ్య, వేముల శ్రావణ్‌కుమార్, కొణిజేటి భిక్షపతి, నంగునూరి భాస్కర్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

దుగ్గొండి: మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన యాదగిరి రాజ్‌కుమార్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందగా బాధిత కుటుంబానికి ఉబంటు టీం సభ్యులు మంగళవారం రూ.6 వేల సాయం అందించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తొలుత రాజ్‌కుమార్ భార్యను, పిల్లలను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరుపాటి సుధాకర్‌రెడ్డి, మందపల్లి స్కూల్ హెచ్ఎం కర్ణకంటి రామ్మూర్తి, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీరాముల రమేష్, యాదగిరి లక్ష్మీనారాయణ, రాములు, మల్లయ్య పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న ఉబంటు టీం సభ్యులు

ఆలయ గర్భగుడిలో పాము పిల్ల ప్రత్యక్షం

గీసుకొండ: మండలంలోని ఊకల్ నాగేంద్రస్వామి ఆలయంలో మంగళవారం స్వామి వారికి పూజలు నిర్వహిస్తుండగా పాము పిల్ల ప్రత్యక్షమైందని ఆలయ ప్రధాన అర్చకుడు సముద్రాల సుదర్శనాచార్యులు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా అభిషేకం, అలంకరణ అనంతరం గర్భగుడిలోని పుట్టలోంచి పాము పిల్ల బయటకు వచ్చి కొంత సమయం కలియ తిరిగిందని ఆయన చెప్పారు. పాము పిల్ల ప్రత్యక్షం కావడం శుభసూచకమని వివరించారు.

‘ఆ ఉద్యోగులపై చర్యలు తీసుకోండి’

ఖానాపురం: ఏఐసీసీ నేత సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కొత్తూరు వార్డు సభ్యుడు కొరె రాము కోరారు. ఈ మేరకు కలెక్టర్ ప్రావీణ్యకు, డీఆర్వో వాసుచంద్రకు మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఎంపీపీ ప్రకాశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, రాము మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులు పార్టీ నాయకుల జన్మదిన వేడుకల్లో పాల్గొనడం సరికాదన్నారు. అంగన్‌వాడీ టీచర్ రెడ్డిమల్ల సంపూర్ణ, ఏఎన్ఎం రజిత, రెండో ఏఎన్ఎం జ్యోతి, ఆశా వర్కర్ సుమలత, హోంగార్డు రవీందర్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట నర్సయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, అశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



డీఆర్వోకు ఫిర్యాదు చేస్తున్న ఎంపీపీ, తదితరులు

అభివృద్ధిలో కార్యదర్శుల పాత్ర కీలకం



దామెర : పుష్పగుచ్ఛం అందజేస్తున్న కార్యదర్శులు



ఆత్మకూరు : ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

- ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

దామెర: గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలో విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఎమ్మెల్యేను మార్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విధుల్లో పోటీతత్వంతో పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శుల ఫోరం ప్రధాన కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు మనోహర్, జిల్లా ప్రచార కార్యదర్శి యాదగిరి, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అభినందన

ఆత్మకూరు: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు అబ్బు బుచ్చిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను పర్మనెంట్ చేయాలి

గీసుకొండ: నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) స్కీంలో అనేక ఏళ్లుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పని చేస్తున్న వారిని పర్మనెంట్ చేయాలని ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేశ్‌ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీఎంహెచ్ఓ కార్యాలయం వద్ద మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అర్బన్ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, బ్లడ్‌బ్యాంక్‌లు, పీహెచ్‌సీలు, ఆయుష్‌తోపాటు ఇతర వైద్య విభాగాల్లో పని చేస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాల్సిన బాధ్యత నూతన ప్రభుత్వం మీదే ఉందన్నారు.

ఘనంగా స్వరాజ్య స్థాపన వార్షికోత్సవం

శాయంపేట : ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) చీఫ్ డాక్టర్ విశారధన్ మహారాజ్ చేపట్టిన స్వరాజ్య స్థాపన పాదయాత్ర వార్షికోత్సవాన్ని మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. శిలాఫలకానికి పూలు చల్లుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాల్యాల అమరేందర్, నాయకులు మధు, దేవేందర్, పవన్, ప్రశాంత్, సతీష్ మాట్లాడారు. గతేడాది డిసెంబర్ 12న చేపట్టిన పాదయాత్ర మంగళవారంతో సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సంబురాలు చేసుకున్నామని తెలిపారు. కల్వకుర్తి పట్టణ కేంద్రంలో డాక్టర్ విశారధన్ మహారాజ్ చేపట్టిన పది వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర తెలంగాణలో 93 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని కలిగిస్తూ 33 జిల్లాలు, 300 మండలాలు, 3000 గ్రామాల మీదుగా కొనసాగిందని గుర్తు చేశారు. గత ఏడాది ఇదే సమయంలో మండల కేంద్రంలో పాదయాత్ర కొనసాగిందని, ఈ సందర్భంగా సంబురాలు చేసుకున్నట్లు పేర్కొన్నారు.

అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

దామెర: అర్హులైన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి మంగళవారం ప్రకటనలో కోరారు. 2024 జనవరి1 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అంతే కాకుండా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, చేసుకునేందుకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో లేదా బీఎల్ఓలను సంప్రదించాలని పేర్కొన్నారు.

గ్రామాల్లో ఆర్ఎంపీల సేవలు కీలకం

శాయంపేట : గ్రామాల్లో ఆర్ఎంపీ, పీఎంపీలు అందిస్తున్న వైద్య సేవలు కీలకమని డాక్టర్ పృథ్వీరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామీణ వైద్యులకు మంగళవారం పట్టణంలోని ఉమాదేవి మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శీతాకాలంలో వచ్చే జలుబు, దగ్గు, జ్వరంతో పాటు దోమల వలన వ్యాప్తి చెందే టైఫాయిడ్, మలేరియా, తదితర వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామీణ వైద్యులు మోతాదుకు మించి యాంటీబయాటిక్ మందులు ఉపయోగించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాహులరెడ్డి, ఆర్ఎంపీ సంఘం జిల్లా కోశాధికారి కర్రు సంపత్, మండల అధ్యక్షులు కానుగుల నాగరాజు, ఉపాధ్యక్షులు అనిల్, కార్యదర్శి భిక్షపతి, సహాయ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు హింగే భాస్కర్, మాజీ కోశాధికారి రంగు శ్రీధర్, ఆర్ఎంపీలు, పీఎంపీలు పాల్గొన్నారు.